# పుస్తక సమీక్ష

## మానవాళికి మహోదయం




'ఆకలిలో, ఆవేశంలో... తెలియని ఏ తీవ్రవ్యక్తులో... నడి పిస్తే నడిచిన మనుషులు' అంటాడు దేశ చరిత్రలు కవితలో శ్రీశ్రీ. ఇప్పుడు అలాగే నడుస్తున్నాం. కానీ నడిపించే శక్తులేవో తెలుసు. కార్పొరేట్లు, ప్రభుత్వాలు ఆడే రాజకీయ క్రీడలు సామాన్యులకూ అర్థమవుతున్నాయి. రాజకీయాలే పత్రికల్ని శాసిస్తున్న రోజుల్లో రాజకీయార్థిక విశ్లేషణలు అనుకూల, వ్యతి రేక మలుపు తీసుకుని సత్యానికి దూరంగా జరిగాయి. అయిన ప్పటికీ ఒకరో ఇద్దరో నిజాన్ని పట్టుకునే రాస్తున్నారు. అలాంటి విశ్లేషకుల్లో తెలుగు వారికి సుపరిచితులైన డి. పాపారావు ఒకరు. రెండు దశాబ్దాలకు పైగా ఆర్థిక, సామాజిక రంగాలపై ప్రపంచ దేశాలు, చట్టాల ప్రభావాన్ని నిశితంగా పరిశీలిస్తూ ఆయన వ్యాసాలు రాశారు. వివిధ పత్రికల్లో ప్రచురితమైన వ్యాసాలను 'సమాధిలోకి సామ్రాజ్యవాదం' పేరుతో పన్నెం డేండ్ల క్రితం ప్రచురించారు. ఆ వ్యాసాలకు అదనంగా మరికొన్ని జోడించి 'మానవాళికి మహోదయం' పేరుతో మళ్లీ ప్రచురించారు. ప్రజల పోరాటాలకు ప్రేరణ, ఆరాటాలకు స్ఫూర్తినిచ్చే వ్యాసాలెన్నో ఈ వ్యాస సంకలనంలో ఉన్నాయి. ప్రజల వాస్తవ ఆర్థిక స్థితిని ప్రతిఫలించని అంశాలు పతాక శీర్షికలుగా చూపి భ్రమలురేపే ప్రసారమాధ్యమాలు మార్కెట్ సూచీల పతనాల వెనక మతలబులను అనివార్యంగా మాట్లాడుతున్నాయి. పులిని చూసి నక్క వాతపెట్టుకుంటున్నట్టు భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వడివడిగా అమెరికా ఆర్థిక నమూనా వైపుకు పయనిస్తోంది. కానీ, ఆ అమెరికా ఆర్థిక స్వరూపాన్ని ఎక్స్‌రే తీసి లెక్కకందని జబ్బులున్నాయని రచయిత బయటపెట్టారు. నాలుగు దశాబ్దాల అమెరికా రుణభారం, నిరుద్యోగం, యుద్ధాల్లో ఓడిన అమెరికా సంక్షేమాన్ని చక్కగా విశ్లేషించారు. అమెరికా యుద్ధోన్మాదానికి బలైన అరబ్ ప్రజల స్వప్నాలే కాదు, సమస్త దేశాల పీడిత ప్రజ లందరి తరఫునా ఆయన మాట్లాడారు. రుణాల ఊబిలో డాలర్ నోట్లను ముద్రిస్తూ అమె రికా బతుకుతోంది. సామ్యవాదంపై విష ప్రచారం చేసిన అమెరికా చైనాకు అప్పు పడింది. అమెరికా జబ్బుపడిన దేశమని చెప్పడానికి ఇంతకన్నా రుజువులు ఏం కావాలి? బలుపు తగ్గి వాపు పెరిగిన అమెరికా ఆర్థిక జబ్బులకు రచయిత చూపిన పరిష్కార మార్గాలు వర్ధ మాన దేశాలకూ అనుసరణీయం. మన జీవితాన్ని నడిపిస్తున్న అంతస్సారంలేని ఆర్థిక విధానాలను, డొల్ల రాజకీయాలను ఎండగట్టి, సారవంతమైన సూచనలెన్నో చేశారు. మాన వాళికి మహోదయం ద్వారా ప్రభుత్వాలకు గుణపాఠాలు నేర్పిన సందర్భాలెన్నిటినో రచ యిత ఆర్థిక పాఠాలుగా ప్రజలకు చెప్పదలిచారు. సమకాలీనమైన వ్యాసాల కంటే దశాబ్దం క్రితం నాటి వ్యాసాలే ఎక్కువగా ఉన్నా, ఇప్పటికీ ఇవి ప్రాసంగిత కోల్పోలేదు. పెట్టుబడి దారీ వ్యవస్థ ఉన్నంత కాలం ఈ వ్యాసాలకు సార్వజనీనత ఉంటుంది.

**మానవాళికి మహోదయం**

**(అంతం కాదిది ఆరంభం)**

**రచయిత:** డి. పాపారావు
**ప్రచురణ:** సాహితీ మిత్రులు, విజయవాడ
**పేజీలు:** 400, **ధర:** 400,
**ప్రతులకు:** డి. పాపారావు,
విశాలాంధ్ర బుక్‌హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్,
నవోదయ బుక్‌హౌస్, నవ తెలంగాణ

...✍ నాగవర్ధన్ రాయల

### బుక్ షెల్ఫ్

**కొమ్ము**
**(దళిత కథ-2023)**




**సంపాదకులు:**
డా॥ సిద్దెంకి యాదగిరి,
గుడిపల్లి నిరంజన్,
తప్పెట ఓదయ్య
**పేజీలు:** 166
వెల: రూ.180
**ప్రతులకు:** అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

## ఘనం.. పీవీ వనం



### బగారా ఆకు చెట్టు

హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ బిర్యానీ ఖ్యాతికెక్కిందనే చెప్పాలి. ఆ బిర్యానీ రుచికి మూలం మసాలా దినుసులేనని జగమెరిగిన సత్యం. ఆ దినుసుల్లో ముఖ్యమైనది బగారా ఆకు. బిర్యానీ రుచికే కాదు సువాసనకూ ఇది ముఖ్యమైన దినుసు.అందుకే దీనిని బిర్యానీ ఆకు అని కూడా పిలుస్తారు. హిందీలో దీన్ని తేజ్ పత్తా అంటారు. బగారా ఆకు ఒక రకమైన సుగంధం కలిగి 'మామిడాకు' ఆకృతిలో ఉంటుంది. మొక్క నుంచి పచ్చని ఆకు తెంపి నోట్లో వేసుకుని నమిలినా నోరంతా సువాసన పరిమళం అలుముకుం టుంది. బిర్యానీ ఆకు కషాయం తాగితే కడుపులో మంట తగ్గుతుంది. మసాల దినుసులతో చేసిన వంటకాలు తింటే అజీర్తి చేస్తుంది. దాన్ని బగారా ఆకు తగ్గిస్తుంది. ఈ ఆకుని అరోమా థెరపీలో ఉపయోగిస్తారు. దాదాపు 50 నుంచి 60 అడుగుల ఎత్తు వరకు ఈ చెట్టు ఎదుగుతాయి. ఉత్తర భారతదేశంలో, ముఖ్యంగా హిమాలయాల్లో ఇవి ఎక్కువగా పెరు గుతాయి. కొంచెం నీడ ఉండే ప్రదేశాల్లో మన దగ్గర కూడా పెంచుకో వచ్చు. మంచి ఆదాయాన్ని ఇచ్చే ఈ చెట్టు తగిన జాగ్రత్తలు తీసుకుని పెంచితే రైతులకు వాణిజ్యపరంగా కూడా లాభదాయకం.

### అది ఎవరు?

(...13వ పేజీ తరువాయి)

**సమాధానం:**

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ మొత్తం 12 గంటలు. శ్రీనిధి ఈ పన్నెండు గంటల లెక్కను స్టేట్‌మెంట్‌లో ఇలా చెప్పాడు. 7-8: వాకింగ్, 8-11: ఇళ్లు, 11-1: లైబ్రరీ, 1-2: లంచ్, 2-3: లైబ్రరీ, 3-4: పోలీస్ స్టేషన్, 4-7: ఇంటర్వ్యూ. అలా 12 గంటలు పూర్తయ్యాయి. ఇక, ఇంద్ర ఈ పన్నెండు గంటల లెక్కను ఇలా చెప్పాడు. 7-11: ఇళ్లు, 11 నుంచి 2 గంటల దాకా: హాస్పిటల్, 2-2.30: హాస్పిటల్ నుంచి ఇళ్లు, 2.30-3: లంచ్, 3-7: పోలీస్ స్టేషన్. ఇంద్ర తప్పించుకోవడానికి 'అమ్మకు హెల్త్ చెకప్ ఉండటంతో 11 గంటల నుంచి 2 గంటలు వరకు అక్కడే ఉన్నా' అని రెండింటి వరకూ అక్కడే ఉన్నట్టు స్ఫురించేలా అబద్ధం చెప్పాడు. నిజా నికి హాస్పిటల్‌లో ఇంద్ర 11 గంటల నుంచి 2 గంటల వరకు.. అంటే 11 నుంచి రెండు గంటలు (రెండు గంటల దాకా అంటే రెండు గంటల పాటు) మాత్రమే ఉన్నాడు. అలా 11 గంటల లెక్క తేలింది. ఇంకో గంట ఏం చేశా డన్నది ప్రశ్న! వివరంగా చెప్పాలంటే మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే హాస్పిటల్‌లో ఉన్న ఇంద్ర.. తన తల్లి డాక్టర్ రూమ్‌లోకి వెళ్లగానే అక్కణ్నుంచి హోటల్‌కి వెళ్లాడు. నిరుపమ్‌ను హత్య చేశాడు. కొడుకు రూమ్ బయటే ఉన్నాడనుకొని ఆమె అనుకొన్నది. అదే పోలీసులకు చెప్పింది. కాగా, తాను కూడా ప్రేమించిన సులేఖినిని నిరుపమ్ కూడా ప్రేమిస్తుండటంతోనే ఇంద్ర అతన్ని చంపినట్టు తర్వాతి విచారణలో తేలింది.